పాలకుర్తి
# వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 61 | వరంగల్ | శనివారం, 15 నవంబర్ 2025 | పేజీలు : 03

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో
# కాంగ్రెస్ ఘన విజయం



- కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- ఝాన్సీరెడ్డి ప్రచారాన్ని ప్రశంసించిన మంత్రులు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంతో రాష్ట్రం అంతటా సంబరాలు జోరందుకున్నాయి. జూబ్లీహిల్స్ గడ్డ సీఎం రేవంత్ రెడ్డి అడ్డ అని, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కార్యకర్తలు అంబరాన్నంటిన ఆనందోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోరబండ డివిజన్ ఇంచార్జ్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, యూసఫ్‌గూడా డివిజన్ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలను రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, అలాగే కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రత్యేకంగా అభినందించారు.గత 25 రోజులపాటు అత్యవసర పరిస్థితులు తప్ప పాలకుర్తి నియోజకవర్గానికి రాకుండా, పార్టీ పిలుపు మేరకు ఇద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పూర్తిస్థాయిలో పనిచేశారని పేర్కొన్నారు. ఒకరు బోరబండ డివిజన్, మరొకరు యూసఫ్‌గూడా డివిజన్లో ప్రజలను నేరుగా సంప్రదిస్తూ, కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం తమదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించారని వారు అన్నారు.ఎమ్మెల్యే దృఢసంకల్పం, కృషి, ప్రజలతో నేరుగా మమేకం కావడం నవీన్ యాదవ్ విజయంలో కీలకపాత్ర పోషించగలిగారని మంత్రులు అభినందించారు. ఈ విజయంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం మరింత బలపడిందని వారు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని, విజయోత్సవాలను ఘనంగా జరిపారు.







## 'కార్మెల్'లో 20 వసంతాల ఉత్సవాలు అద్భుతం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ లో విద్యాలయం 20 ఏళ్ల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. బాలల దినోత్సవం రోజున నవంబర్ 14న ఈ వేడుకను అంగరంగ వైభవంగా విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. కళాత్మక కార్యక్రమాలు, వివిధ ప్రోగ్రామ్ లతో విద్యాలయం దద్దరిల్లింది. ముఖ్యంగా ప్రిన్సిపల్ లిజబెత్ ఆధ్వర్యంలో వేణు కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాలు రాత్రి 11 వరకు కొనసాగాయి. విద్యాలయ ప్రాంగణంలో ఈ వేడుక అట్టహాసంగా జరగడంతో ఈ అంశం నలుగురిలో నానుతుంది.





3 లో

## కాంగ్రెస్ శ్రేణుల్లో
# ఉత్సాహం

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపుతో సంబురాలు





# ఘనంగా వాస్విక్ ఫౌండేషన్ వార్షికోత్సవం

**పాలకుర్తి వాణి, జనగామ :** వాస్విక్ ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ అధ్యక్షతన వార్షికోత్సవ వేడుక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరు కాగ.. డీసీపీ రాజ మహేందర్ నాయక్, మాజీ సీబీఐ జెయింట్ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందిస్తూ జనగామ జిల్లానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవలు అందిస్తుంది. కరోనా సమయంలో అనేక సేవలందించారు. డీసీపీ మాట్లాడుతూ.. వాస్విక్ ఫౌండేషన్ రోడ్డు ప్రమాదాలు జరగకుండా గత ఐదు సంవత్సరాలుగా నిరంతరం బేరికేడ్లు అందిస్తున్నారన్నారు. ఫౌండేషన్ చైర్మెన్ మాట్లాడుతూ.. 2019 నవంబర్ 14న స్థాపించి నిరంతరాయంగా సేవలను అందించడంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ పర్యటన

పాలకుర్తి వాణి, జనగామ టౌన్: అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ జనగాం మున్సిపాలిటీతో పాటు సాన్ పాఠశాలలో విజ్ఞానశాస్త్ర ప్రదర్శనకు కావలసిన ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపాలిటీలో రోడ్డు ఊడ్చే యంత్రం పనితీరుని పరిశీలించారు. అనంతరం ఈ యంత్రాంగాన్ని ఉపయోగించి మరింత పరిశుభ్రంగా రోడ్లను శుభ్రపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# వ్యాసరచన పోటీలో ప్రతిభ చాటిన ఓబుల్ కేశ్వపూర్ విద్యార్థులు

**పాలకుర్తి వాణి, జనగామ :** వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జెడ్ పి హెచ్ఎస్ ఓబుల్ కేశ్వపూర్ పాఠశాల విద్యార్థులు చిన్నారులు జె. కావ్య, డి. హారిక, బి ఉమామహేశ్వరి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. వీరికి జనగామ లో ఒక వేడుకల మందిరంలో జరిగిన వాస్విక్ ఫౌండేషన్ వారి 6 వ వార్షికోత్సవం లో మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బహుమతి అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నిమ్మ వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# వంద శాతం గ్రౌండింగ్ కావాలి

- మంజూరైన ప్రతీ ఇల్లు నిర్మాణం కావాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**పాలకుర్తి వాణి, జనగామ:** నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లాలో వంద శాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం మీద... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీ వోలు, హౌసింగ్ పీడీ, ఎంపీడీఓల, ఇంజనీరింగ్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా శుక్రవారం కలెక్టర్ రివ్యూ చేసారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. సూర్యాపేట నుండి వస్తున్న ఇసుకను త్వరగా సరఫరా చేసి లబ్ధిదారులకు అందించే విధంగా మైన్స్ ADని కలెక్టర్ ఆదేశించారు.



# విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణీ

**పాలకుర్తి వాణి, జనగామ :** లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆహారపొట్లాల పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి అధ్యక్షతన గానుగుపహాడ్ గ్రామంలోని స్కూల్లో 65 బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణి చేశారు. పూర్వ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ జన్మదినదినం సందర్భంగా సంజీవిని హాస్పిటల్ లో 30 మందికి షుగర్, బీపి పరీక్షలు చేయించారు. ముఖ్య అతిధిగా జోన్ చైర్మెన్ లయన్ బైరు, క్లబ్ కార్యదర్శి కాముని వరప్రసాద్, క్లబ్ కోశాదికారి దాసరి సుమన్, శ్రీరాం శ్రీనివాస్, యట వెంకటేశ్వర్లు, భోగ కైలాసం, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో..**

పాలకుర్తి వాణి, పాలకుర్తి : చిల్డ్రన్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో స్థానిక ప్రైమరీ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ తదితర విభాగాలలో పోటీలు నిర్వహించగా, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు క్లబ్ తరపున అందజేశారు. 90 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి పిల్లల విద్యా అభ్యాసానికి ప్రోత్సాహం అందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ.. పిల్లలే దేశ భవిష్యత్తు అన్నారు. చదువు, జ్ఞానం, క్రమశిక్షణ, లక్ష్యసాధన ఇవన్నీ మీ జీవితాన్ని వెలుగులు నింపేయమన్నారు. ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి రాఘవరావు, జిల్లా సభ్యులు పల్లెపాటి జైపాల్ రావు, కార్యదర్శి దేవసాని కృపాకర్, కోశాధికారి పబ్బా సంతోష్, సభ్యులు అల్లాడి వెంకన్న, వీరమనేని సోమేశ్వరరావు, అవిరినేని రణధీర్, తమ్మి రాంబాబు, రాపాక ఉదయ్ పాల్గొన్నారు.



# హలో మాల.. చలో ఢిల్లీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** జాతీయ మాల మహానాడు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ రాకేష్ ఎనమాల అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ శుక్రవారం పాలకుర్తిలో నిర్వహించారు. జనగాం జిల్లా మాల మహానాడు ఇంచార్జ్ బుట్టి సత్యనారాయణ ఉద్దేశించి మాట్లాడారు. జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాల్యాల బాల నర్సయ్య , బత్తుల వెంకన్న పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ రాకేష్ ఎనమాల, బుట్టి సత్యనారాయణతో మాట్లాడుతూ.. రాజ్యాంగ హక్కుల సాధన సభ తరలి వెళ్దాంమని, వెలికి గురైన సమూహాలకు అస్థిత్వ చైతన్యాన్ని కలిగించి భారత పౌరులకు హక్కులు కల్పించి ఓటు చైతన్యంతో ప్రజాస్వామిక పాలనను ఎన్నుకునే మహోత్తర అవకాశాన్ని ఉందన్నారు. కార్యక్రమంలో జవ్వాజి ప్రవీణ్, నీరుమాల శ్రీనివాస్, బూర్గుల సోమయ్య, దేవదానం, సోమేశ్, పెరపు కృష్టయ్య, బందెల యాదగిరి, కొంగరి బిక్షపతి, బందెల కృష్ణ, గిరి, రవి, గాజుల నరసింహా, వీరస్వామి, బూర్గుల బీక్షం, యాకన్నా, ముకేష్ పాల్గొన్నారు.



# సీఎంను కలిసిన నాయకులు

- **ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డిని అభినందించిన సీఎం**



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సీతక్క తో కలిసి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఉప ఎన్నికల్లో విజయం పార్టీ శ్రేణుల సమిష్టి కృషి ఫలితమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో పథకబద్ధంగా ప్రచారం నిర్వహించ డంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శ్రమ, పార్టీ బలగాల సమన్వయం ప్రశంసనీయమని ముఖ్యమంత్రి అభినందించారు..అలాగే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మహిళా నేతలను ముందుకు తీసుకువెళ్లడంలో, బూత్ స్థాయి కార్యకర్తలతో సమన్వయం సాధించడం లో కీలకపాత్ర పోషించిన తీరు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు.ఉప ఎన్నికల్లో పగలు,రాత్రి తేడా లేకుండా కఠినంగా శ్రమించిన పాలకుర్తి సమ్మక్క సరక్కలను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుర్తించి అభినందించారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడంలో వీరి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు.సమావేశంలో రాష్ట్రం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, రాబోయే రోజుల్లో పార్టీ బలో పేతంపై కూడా నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితం ప్రభుత్వం చేపట్టిన ప్రజాకేంద్రీకృత పాలనపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని ముఖ్యమంత్రి తెలిపారు.



## సుధా టెక్నో స్కూల్లో స్వయంపాలన దినోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** సుధా టెక్నో స్కూల్లో చిల్డ్రన్స్ డే సందర్భంగా స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో విద్యాబోధన చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ.. స్వయంపాలన దినోత్సవం అంటే మనల్ని మనం పాలించుకోవడం అందులో భాగంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేయడమే కాకుండా విద్యామంత్రిగా, ఎమ్మెల్యేగా, డీఈవోగా, ఎంఈఓగా ఎస్సైగా వివిధ పాత్రలను పోషించారన్నారు. ఒక్కరోజు ప్రిన్సిపాల్ గా నునావత్ చరణ్, వైస్ ప్రిన్సిపాల్ గా హిందూ శ్రీ, పీఇటీలుగా భరత్, శ్రీనాథ్, జగన్ మిగతావారు వివిధ సబ్జెక్టులలో టీచర్లుగా పాల్గొన్నారు.



## 'సిద్ధార్థ'లో స్వయం పరిపాలన దినోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్దార్థ విద్యాలయం పాఠశాలలో చిల్డ్రన్స్ డే సందర్భంగా స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ విద్యాసంవత్సరం కూడా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో విద్యాబోధన చేశారు. ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ మాట్లాడుతూ పండిత జవహర్ లాల్ నెహ్రూ గురించి తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయం

### పాలకుర్తి లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపును సాధించడంతో, పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా చేరుకుని పటాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి, ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతు జూబ్లీహిల్స్ విజయం కేవలం ఓ ఎన్నిక విజయం కాదు,తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన అపార విశ్వాసానికి నిదర్శమని అన్నారు. ఈ ఫలితం తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి నిజంగా ఎదురులేదని మరోసారి రుజువైందని పేర్కొన్నారు. స్థానిక సంస్థలు ఇప్పుడే స్పష్టంగా గ్రహించాల్సిన విషయం ఏమిటంటే ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, జవాబుదారీతనాన్ని కోరుతున్నారని, ఈ గెలుపు తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తక్కువ అంచనా వేసే పరిస్థితి ఎక్కడా లేదని తెలిపారు. ప్రజల సమస్యలను తెలిపారుపట్టించుకోకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించే వ్యవస్థలను, పార్టీలను ప్రజలు ఖండిస్తున్నారని ఈ ఫలితం చెప్పకనే చెబుతోందని అన్నారు.జూబ్లీహిల్స్ గెలుపు కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని,ఇదే జోరు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందని అన్నారు.కార్యకర్తలు విజయోత్సాహంతో నినాదాలు చేస్తూ రాబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల,,చిలువేరి కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాస్ హరీష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బై కానీ ఐలేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్, మండల మహిళా అధ్యక్షురాలు బండి పెల్లి మనమ్మ, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న పాలకుర్తి పట్టణ యూత్ అధ్యక్షులు నరేష్, జలగం కుమార్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, ,పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, మొలుగురు యాకయ్య, కోల వేణు, నీరటి చంద్రయ్య, గోనె అశోక్, కోస భాస్కర్, అనిల్, సుధాకర్, ఎల్లయ్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కాంగ్రెస్ అంబేద్కర్ చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. నాయకులు పెద్దఎత్తున టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించడం జరిగిందని మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నీరు వేణు, ముత్తినేని శ్రీనివాస్, కనుకుంట్ల నరేష్ , భానోత్ వెంకన్న , సీతారాం నాయక్, సోమన్న, లింగమూర్తి , ధనుంజయ్, సుంకర అంజయ్య , ఈదునూరు రాములు పాల్గొన్నారు.




## ట్రైబల్ జర్నలిస్టులకు టీడబ్ల్యూజేయూ ఆవిర్భావం

**పాలకుర్తి వాణి, హనుమకొండ:**

రాష్ట్రంలో పనిచేస్తున్న ట్రైబల్ జర్నలిస్టుల కొరకు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటైనట్లు బాధ్యులు తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని ఓ ప్రైవేట్ రిసార్ట్లో జరిగిన ట్రైబల్ జర్నలిస్టుల సమావేశంలో యూనియన్ లోగోను, యూనియన్ పేరును ప్రకటించారు. ట్రైబల్ జర్నలిస్టులకు దక్కల్సిన హక్కులపై పోరాటానికి సిద్ధం కావాలని, అలాగే సంక్షేమ పథకాలలో ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చూపాలని వారు కోరారు. ట్రైబల్ జర్నలిస్టులు కోర్ కమిటీని, పలు జిల్లాల ఇన్చార్జి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




**కోర్ కమిటీ ముఖ్య ఇంచార్జీలు..**

1. లావుడియా రాము నాయక్
2. బాదావత్ బాలాజీ నాయక్
3. నునావత్ రవీందర్ నాయక్
4. తేజావత్ రవి నాయక్
5. తేజావత్ భీముడు నాయక్
6. గుగులోతు హుస్సేన్ నాయక్

**జోనల్ వారీగా జిల్లాల ఇన్చార్జిలు:**

1. లావుడియా రాము నాయక్, హైదరాబాద్, అదిలాబాద్,
2. తేజావత్ భీముడు నాయక్.. హైదరాబాద్,
3. తేజావత్ రవి నాయక్.. మహబూబాబాద్,
4. ధీరావత్ శ్రీనివాస్ నాయక్.. నల్గొండ,
5. గుగులోత్ కిషన్ నాయక్ వరంగల్,
6. లావుడియా రాజు నాయక్.. భూపాలపల్లి,
7. తేజావత్ ఫని నాయక్.. ములుగు,
8. గుగులోతు హుస్సేన్ నాయక్.. హనుమకొండ,
9. గుగులోతు కళ్యాణి, వరంగల్,
10. భూక్య మంగీలాల్ నాయక్.. మహబూబాబాద్ రూరల్,
11. బానోత్ రామన్న నాయక్.. హైదరాబాద్,
12. బాదావత్ బాలాజీ నాయక్.. వరంగల్,
13. నునావత్ రవీందర్ నాయక్.. కరీంనగర్,
14. ఇస్లావత్ నరేష్ నాయక్.. ఖమ్మం,
15. లాకావత్ సురేష్ నాయక్.. నల్గొండ,
16. చందు.. ఖమ్మం
17. గుగులోతు దేవోజీ నాయక్, జనగామ,
18. రాష్ట్ర మహిళా జర్నలిస్టుల ఇన్చార్జిగా కళ్యాణిని.. జిల్లాలకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టుల పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341